ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 15.08.2024 సమయం: 10.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీ ఎర్రకోటపై త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఎర్రకోట నుంచి జాతీయ జెండాను ఆయన వరుసగా 11వ సారి ఎగురవేశారు.
2. 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి కృషితో 2047 నాటికి వికసిత్ భారత్ కల సాకారం అవుతుందని ప్రధానమంత్రి ధీమా వ్యక్తం చేశారు.
3. బంగ్లాదేశ్ లో వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొనాలని ప్రధానమంత్రి మోదీ ఆకాంక్షించారు.
4. పారిస్ ఒలింపిక్స్ లో రజత పతకంపై భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పిటిషన్ ను కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్‌తిరస్కరించిన అనంతరం న్యాయపరమైన అవకాశాలను భారత ఒలింపిక్ సంఘం పరిశీలిస్తోంది.

## PM INDEPENDENCE DAY

140 కోట్ల మంది భారతీయులు ఒకే దిశలో చేసే ఉమ్మడి ప్రయత్నాలతో 2047 నాటికి వికసిత్ భారత్ కల సాకారం అవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎర్రకోటపై వరుసగా 11వసారి మోదీ ప్రధాన మంత్రిగా జాతీయ జెండా ఎగురవే సి ప్రసంగించారు. దేశమే ప్రధమమనే విధానంతో తమ ప్రభుత్వం పలు సంస్కరణలు చేపట్టిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో కోట్లాదిమంది భారతీయులు అసంఖ్యాకంగా సలహాలు, సూచనలు ఇవ్వడం ఆనందం కలిగిస్తోందని అన్నారు. దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు

ఎందరో ఉన్నారని, ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని ప్రధాని చెప్పారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందా మన్నారు. స్వాతంత్ర్యం కోసం నాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, భారతదేశ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయక మన్నారు. భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాల ని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా చేయాలని మోదీ తెలిపారు . ప్రపంచానికే అన్నం పెట్టేస్థాయికి భారత్ ఎదగాల న్నారు. దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసర మని, న్యాయవ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని చెప్పారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు.

తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలతో భారత బ్యాంకింగ్ రంగంలో వృద్ధి కనిపిస్తోందని ప్రధానమంత్రి చెప్పారు. ప్రపంచ స్థాయి శక్తిమంతమైన బ్యాంకులకు ధీటుగా భారత బ్యాంకులు ఎదిగాయన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు ఊతమిస్తున్నాయని అన్నారు. భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

గడిచిన 10 సంవత్సరాల్లో 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయక బృందాల్లో చేరి ఆర్థికంగా స్వతంత్రులయ్యారని ప్రధానమంత్రి చెప్పారు. ఇప్పటి వరకు 9 లక్షల కోట్ల రూపాయల స్వయం సహాయక బృందాలకు ఇచ్చామన్నారు. మహిళలపై జరుగుతున్న హింస, నేరాలపై ప్రధానమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దోషులకు సాధ్యమైనంత త్వరగా శిక్షలు పడేలా చూస్తామన్నారు.

వైద్య విద్యను అభ్యసించేందుకు విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, రానున్న 5 సంవత్సరాల్లో కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు కేటాయిస్తామని ప్రధానమంత్రి చెప్పారు.

స్థానిక ఉత్పత్తులకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ... వోకల్ ఫర్ లోకల్ కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాకో ఉత్పత్తి విధానం ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు.

దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాల ని ప్రధాని చెప్పారు . సర్జికల్ స్ట్రైక్స్ ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నార ని మోదీ గుర్తు చేశారు. ఇటీవల జరిగిన ప్రకృతి విపత్తులపై ప్రధానమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఆయన సానుభూతి తెలిపారు. కఠిన సమయాల్లో దేశం బాధితుల పక్షాన ఉంటుందని ప్రధానమంత్రి భరోసా ఇచ్చారు.

బంగ్లాదేశ్ లో పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ లో హిందువులు, ఇతర మైనారిటీల భద్రతపై భారతీయులు ఆందోళనగా ఉన్నారని ప్రధాని చెప్పారు. బంగ్లాదేశ్ లో వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆకాంక్షించారు. బంగ్లాదేశ్ అభివృద్ధికి భారత్ తోడ్పాటు ఎప్పటికి ఉంటుందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

మరోవైపు ఈ వేడుకలకు సుమారు 6 వేల మంది అతిథులు హాజరయ్యారు. అంతకు ముందు మోదీ రాజ్‌ఘాట్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీకి నివాళి అర్పించారు.

NSD

**తెలుగు రాష్ట్రాలు**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేప్టటాక మొట్టమొదటి సారి గోల్కొండపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఎగురవేసి సాయుధ దళాల వందనం స్వీకరించారు. అంతకుముందు సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో సైనిక అమరవీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చం ఉంచి ముఖ్యమంత్రి నివాళులర్పించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

MSL

## I-DAY - WORLD LEADERS

భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాలు శుభాకాంక్షలు తెలిపాయి. భారత్, అమెరికా మధ్య సహకారం వేగంగా పెరుగుతోందని, రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత పటిష్టం కావాలని అమెరికా మంత్రి ఆంటోని బ్లింకన్ ఆకాంక్షించారు. ఇజ్రాయెల్ కూడా భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపింది. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భారత్ లో ఇజ్రాయెల్ ప్రతినిధి గిలోన్ పాల్గొన్నారు.

NSD

## NEW HOME SECRETARY

కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి గోవింద్ మోహన్ నియమితులయ్యారు. ఈ నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. ప్రస్తుతం హోంశాఖ కార్యదర్శిగా ఉన్న అజయ్ కుమార్ భల్లా ఈ నెల 22వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. దీంతో సిక్కిం క్యాడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి, సాంస్కృతికశాఖ కార్యదర్శి, హోంశాఖలో ఓఎస్‌డీగా ఉన్న గోవింద్ మోహన్‌ను కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శిగా నియమించింది.

NSD

## KUSHBOO RESIGNS NCW

జాతీయ మహిళా కమీషన్ సభ్యురాలి పదవికి బీజేపీ నాయకురాలు కుష్బూ సుందర్ రాజీనామా చేశారు. గత ఫిబ్రవరిలో ఆమె జాతీయ మహిళా కమీషన్ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న ఆమె 2020 అక్టోబర్ 12న బీజేపీలో చేరారు. ప్రస్తుతం ఆమె బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు.

NSD

## WB-PROTEST

కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ పై హత్యాచార ఘటనకు నిరసనగా పశ్చిమ బెంగాల్ లో ఆందోళనలు ముమ్మరం అయ్యాయి. రాజకీయ పార్టీలకు అతీతంగా సామాన్య ప్రజలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం అందుకుని అర్ధరాత్రి నిరసనలకు దిగారు. మహిళలు పెద్ద ఎత్తున వీధుల్లోకి

తరలివచ్చారు. రహదారులను దిగ్బంధం చేశారు. హత్యాచార ఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ హ  త్యాచార ఘటనలో మరింత మంది ప్రమేయం ఉందని, ఏ ఒక్కరిని వదిలి పెట్టవద్దని నిరసనకారులు డిమాండ్ చేశారు. కోల్ కతా పోలీసులు ఇప్పటికే సంజోయ్ రాయ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. మరోపైపు ఈ ఘటనపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. 25 మంది అధికారులు మూడు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

NSD

## BHARAT SRI LANKA MAITRI UTSAV

భారత స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా శ్రీలంకలోని భారత హై కమీషన్ సాంస్కృతిక విభాగం, స్వామి వివేకానంద సాంస్కృతిక కేంద్రం కొలంబోలో భారత్ - శ్రీలంక మైత్రీ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

NSD

## WHO-MPOX

ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO ఎంపాక్స్ మహమ్మారిని మరోసారి గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. రిపబ్లిక్ ఆఫ్ కాంగో నుంచి పొరుగు దేశాలైన బురుండీ, కెన్యా, రువాండ, ఉగాండా లకు ఈ వ్యాధి విస్తరిస్తుండటంతో డబ్ల్యూహెచ్ఓ ఈ నిర్ణయం తీసుకుంది. కాంగోలో ఈ వ్యాధి శరవేగంగా వ్యాపిస్తోంది. ఇది సోకిన వ్యక్తుల నుంచి సులభంగా అవతలి వారికి సోకుతోంది. ఎంపాక్స్ సోకిన వ్యక్తుల్లో మొదట దీని తీవ్రత సాధారణంగానే ఉన్నప్పటికీ, కొందరిలో మాత్రం ప్రాణాంతకంగా మారుతోంది. దీని బారిన పడిన వారిలో తొలుత ఫ్లూ లక్షణాలు కనిపిస్తాయి. శరీరంపై గాయాలు అవుతాయి. ఈ వ్యాధిని అరికట్టడానికి ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనోమ్ తెలిపారు. ఇప్పటికే 1.5 మిలియన్ అమెరికన్ డాలర్ల నిధులను కేటాయించినట్లు వెల్లడించారు. మరోపైపు ఈ ఏడాది ఈ వ్యాధి కారణంగా 5 వందల మంది మరణించారు. 17 వేల మందికి ఈ వ్యాధి సోకడంతో ఆఫ్రికా ఆరోగ్య విభాగం ఎమర్జెన్సీ ప్రకటించింది. గ తంలోనూ

కాంగోలో భారీగా ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. అప్పుడు దాదాపు 300 మంది మృతిచెందారు. ఈ కారణంగా 2022 లోనూ WHO గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది.

NSD

**IOA-VINESH PHOGAT**

పారిస్ ఒలింపిక్స్ లో రజత పతకంపై భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పిటిషన్ ను కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ తిరస్కరించిన అనంతరం న్యాయపరమైన అవకాశాలను భారత ఒలింపిక్ సంఘం పరిశీలిస్తోంది. అంతకుముందు వినేశ్ ఫొగాట్ ఆగస్టు 7న దాఖలు చేసిన పిటిషన్‌ను కాస్ కొట్టేసింది . పారిస్ ఒలింపిక్స్ మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్ చేరిన వినేశ్ రజతం ఖాయం చేసింది. కానీ రెండో రోజు బరువు చూసే సమయానికి 100 గ్రాములు అదనంగా ఉండటంతో ఆమెపై అనర్హత వేటు ప డింది. దీన్ని సవాలు చేస్తూ సంయుక్తంగా తనకు వెండి పతకం ఇవ్వాలని కాస్‌ను ఆశ్రయించింది. ఆమె పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కాస్.. ఈనెల 11న తీర్పును వెల్లడించాల్సి ఉండగా 13కు వాయిదా పడింది. ఆ తర్వాత ఈ నెల 16 లోపు నిర్ణయాన్ని చెప్తామని కాస్ మరోసారి వాయిదా వేసింది. చివరకు వినేశ్ అభ్యర్థనను కాస్ తిరస్కరించిం ది. ఫైనల్‌కు ముందు రోజు రాత్రి బరువు తగ్గేందుకు తీవ్రంగా ప్రయత్నించి వినేశ్ విఫలమైంది. ఆ తర్వాత రెజ్లింగ్ కెరీర్‌కూ గుడ్‌బై చెప్పింది. కాస్ నిర్ణయంపై ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. న్యాయపరంగా ఉన్న ఇతర అవకాశాలను పరిశీలిస్తామన్నారు.

NSD

**SHUKLA MP-I 15.08.2024**

**PM INDEPENDENCE DAY - TAKE 1**

Prime Minister Narendra Modi today exuded belief that India will become 'Viksit Bharat' by 2047 by overcoming all obstacles if the 140 crore people of the country resolve and move together in one direction. Addressing the nation from the ramparts of the Red Fort this morning, Mr Modi said his government has brought many reforms, with the policy of

Nation First. He said a lot of hard work is going on for Viksit Bharat, and suggestions are being taken from crores of people of the country. He was pleased to note that crores of citizens have given countless suggestions for 'Viksit Bharat-2047'.

Earlier, the Prime Minister unfurled the national flag at the iconic Red Fort and inspected the Guard of Honour. In his address, Prime Minister Modi said this nation is indebted to every martyr and freedom fighter, and is grateful to them. He noted that today is an occasion to salute the great personalities who are dedicated to protecting the nation, building it with full commitment, and taking the country to new heights.

Mr Modi said the country is indebted to freedom fighters as they gave everyone the privilege of breathing freely. He highlighted that people from every section of society, including youth, farmers, women and tribal people kept fighting against slavery. He stated that history is witness that even before the freedom struggle of 1857, there were many tribal areas in where the battle for independence was being fought.

Prime Minister said his government gave the mantra of 'Vocal for Local'. He expressed happiness that Vocal for Local has become a new mantra and every district has started taking pride in its produce. He said 'One District One Product' has become popular among people.

The Prime Minister expressed concern over the recent surge in natural disasters. He expressed his sympathies to those affected and assured them that the nation is by their side through these challenging times.

**<><>Dipendra/Ph/Suparna/ 0804 hrs**

**REV. PM INDEPENDENCE DAY - TAKE 2**

Prime Minister Modi said his government is commitment to reforms not for praise or compulsions, but for strengthening the country. He pointed out that there is an advanced system in place in every sector, whether it is tourism, MSMEs, education, health, transport, agriculture or any other sector. He added that India wants to lead by bringing world's best practices forward. He opined that every sector requires modernisation, advancement and connectivity with technologies. He added that his government is getting new support due to its policies in all sectors. Mr Modi pointed out that many reforms have been taken to strengthen the banking sector. He added that because of this, Indian banks have today made their place among the leading banks of the world. He noted that when banks are strong, the strength of the formal economy also increases. The Prime

Minister also highlighted that many **reforms** have been done in this sector. He noted that many startups are entering this sector. He added that Space sector is an essential element towards making India a powerful nation. He said government is focusing and giving strength to this sector with a long-term planning. Mr Modi emphasized that India, which was once a victim of terrorist attacks has now become bold and strong. He said every Indian is filled with pride when country's armed forces carry out surgical and air strikes. Prime Minister termed it as unfortunate that after independence, people had to keep extending hands before the government to get help of any sort. He said his government has changed this model of governance and today, the government itself goes to the beneficiary. He pointed out that today, the government itself provides gas stove, water, electricity and financial help to the people.

Mr Modi stated that in last 10 years, 10 crore women joined women self-help groups and became financially independent. He said that when women become financially independent, they become part of the decision-making system in a household leading to social change. He stated that till now, 9 lakh crore rupees have been given to self-help groups in the country. He said his government has worked on women led development. Prime Minister also expressed concern at the rising cases of violence and crimes against women. He said the perpetrators should be punished and brought to book at the earliest. He observed that incidents of rapes are highlighted but the punishment meted out to the perpetrators is not highlighted in media. He opined that punishments to criminals must be extensively publicized so that people become scared of committing such heinous crimes.

**SHUKLA MP-I 15.08.2024**

**PM INDEPENDENCE DAY - TAKE 3**

On Bangladesh, Prime Minister said that as a neighbouring country, India is concerned regarding the situation in Bangladesh. He hoped that normalcy is restored at the earliest. He said Indian people are concerned about the safety of Hindus and minorities in the neighbouring country. He added that India always wants neighbouring countries to walk the path of prosperity and peace. Prime Minister stressed that country should have a secular Civil Code instead of Communal Civil Code. He also urged political parties to come forward for One Nation, One Election to realize the dream of a developed India. Mr Modi said his government reformed criminal laws.

He said at its core, the new Criminal laws are aimed at giving justice to the citizens, not punishment. Prime Minister urged the government and public representatives at every level to take steps for ease of living in mission mode. He said his government has also worked in the direction of reducing government interference in people's lives. He said more than 1,500 laws were abolished, so that people do not have to get trapped in the maze of laws. Prime Minister stated that two key developments have accelerated country’s progress - the creation of modern infrastructure and 'ease of living'. He said significant strides have been made in upgrading infrastructure and making life easier for everyone.

On empowerment of women, Mr Modi said paid maternity leaves have been extended from 12 weeks to 26 weeks for workinh women. He added that specially abled people are living with dignity under Sugamya Bharat Abhiyan. He said that new decisions are also being taken to make the lives of transgender respectful.

On defence, Mr Modi said nation is becoming self-reliant in the defence sector and has its own identity today in defence equipment manufacturing. He emphasized that India is emerging as a defence manufacturing hub. Prime Minister said many big companies and investors of the world want to invest in India today. He termed it as a golden opportunity. He urged the State governments to make clear policies to attract investors and give assurance of good governance and law and order situation. He said there should be competition between states to attract maximum investors and their policies should be changed and moulded as per global requirements.

**<><>Dipendra/Ph/Suparna/0918 hrs**

**SHUKLA MP-II 15.08.2024**

**I-DAY - WORLD LEADERS**

As India celebrates its 78th Independence Day, world leaders have extended their greetings to the people of the country on the occasion. The US Secretary of State, Antony Blinken, extended warm greetings to India while hailing the ties between the two nations. Mr Blinken said that the US celebrates the 'rich and diverse history' of the Indian people. The US State Secretary also said that US-India cooperation is expanding at a rapid pace as the two countries continue to work together to advance their shared vision of a free, open, stable, and prosperous Indo-Pacific. Israel also extended its best wishes to India on the occasion. Israel's envoy to India

Mr Naor Gilon also participated in the Har Ghar Tiranga campaign.
AKS/NET/0753

**PKM EP-I 14.08.2024**
**NEW HOME SECRETARY**

Senior IAS officer Govind Mohan today appointed as the new Union Home Secretary. He will succeed Ajay Kumar Bhalla whose tenure is going to end on 22nd of this month. A 1989 batch IAS Officer, Mr Mohan is currently Secretary in Culture Ministry. The Appointments Committee of the Cabinet has approved his name.
**DIWAKER/SAKLEN/207**

**JEETENDRA:: AK NP-I 14.08.2024**
**KUSHBOO RESIGNS NCW**

Actor Politician Kushboo Sundar has resigned from being a member of the National Commission for Women. She was nominated as a member of the Commission last year February. She was a spokesperson of the Congress Party when she joined the BJP on 12th October 2020. She is currently serving as a National Executive Committee Member of the BJP.
**<><><>oy/Chennai/MAIL/2231HRS**

**SHUKLA MP-I 15.08.2024**
**WB - PROTEST**

Women in Kolkata and several major towns and districts of West Bengal took to the streets around midnight last night to hold agitations and protest rallies demanding justice for the horrific rape and murder of a 31-year-old doctor at Kolkata's RG Kar Medical College and Hospital. It was named "Women, reclaim the night". The call was given mainly to women to capture the roads and lanes but eventually men women all gathered on the streets. The call for protest garnered widespread support from almost all cross-sections of society. People were demanding justice for the victim of the RG Kar Medical College case and stringent punishment for the culprits. People widely believe that more than one person were involved in the rape and murder case. Kolkata Police has arrested one Sanjay Roy in the case and he has been handed over to CBI.

**CB/KALYAN LAHA/KOLKATA/MAIL/0614**

**SHUKLA MP-II 15.08.2024**

**BHARAT SRI LANKA MAITRI UTSAV**

The cultural wing of Indian High Commission in Sri Lanka, Swami Vivekananda Cultural Centre is organising Bharat Sri Lanka Maitri Utsav to commemorate India's Independence Day. The festival, which will be inaugurated today evening at the Independence Square in Colombo, is being observed as a vibrant carnival of friendship between the two countries. The four-day long event will feature a handicraft fair, a food festival and cultural performances.

CB/Dr. Ahmed Muyeen Farooqi/Colombo/MAIL/0504

**SHUKLA MP-II 15.08.2024**

**WHO-MPOX**

The World Health Organization (WHO) has declared mpox a global public health emergency for the second time in two years. The health emergency declaration came following an outbreak of the viral infection in the Democratic Republic of Congo which subsequently spread to neighbouring countries including Burundi, Kenya, Rwanda and Uganda. Mpox can spread through close contact. Usually mild, it is fatal in rare cases. It causes flu-like symptoms and pus-filled lesions on the body. WHO Director-General Tedros Adhanom Ghebreyesus said that a coordinated international response is essential to stop these outbreaks and save lives. Mr Tedros said that WHO had released 1.5 million US dollars in contingency funds and plans to release more in the coming days. Earlier, Africa's top public health body had declared an mpox emergency for the continent after more than 17 thousand suspected cases and more than 500 deaths this year, mainly among children in Congo.

**<><>AKS/NET/0628**

**SHUKLA MP-II 15.08.2024**

**IOA-VINESH PHOGAT**

Indian Olympic Association (IOA) is exploring further legal options after India wrestler Vinesh Phogat's plea for the silver medal in the women's 50kg event at the Paris Olympics was dismissed by the Court of Arbitration for Sport (CAS). Following the verdict, Indian Olympic Association (IOA) president PT Usha has expressed shock and

disappointment at the decision of the Sole Arbitrator at the Court of Arbitration for Sport (CAS) to dismiss wrestler Vinesh Phogat's application against the United World Wrestling (UWW) and the International Olympic Committee (IOC). The IOA in its statement has said that it is committed to ensuring that Vinesh's case is heard. It will continue to advocate justice and fairness in sports, ensuring that the rights and dignity of athletes and everyone in the sports fold are upheld at all times.

CB/NET/0500